నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 24, మార్చి 2025 పేజీలు - 8

# స్వర్ణగిరిలో స్వామివారి కల్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆదివారం ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి, అర్చక స్వాములు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని, శ్రీవారి అష్టలక్ష్మి మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సన్న బియ్యం

## - రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హుజూర్‌నగర్ నుండి పంపిణీ ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పాలకవీడు మండలం జాన్‌పహడ్‌లోని దర్గాను మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు.అనంతరం డెక్కన్ సిమెంట్ అతిథి గృహం నందు రాష్ట్ర ఆర్‌అండ్‌బి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలతో కలసి ఉమ్మడి జిల్లా అభివృద్ధి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి విషయాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ గతంలో వేలకోట్లు ఖర్చు పెట్టి దొడ్డురకం బియ్యం ఇవ్వడంతో పాటు వాటిని తినకుండా కోళ్లఫారాలకు, బీర్ కంపెనీలకు రీ సైకిలింగ్ ద్వారా కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా తరలించి దుర్వినియోగపర్చారన్నారు. రాష్ట్రంలో 3.2 కోట్ల మందికి ఉగాది నాడు ప్రారంభించి ఏప్రిల్ నెల నుండి ప్రతి ఒక్కరికి ఆరుకేజీల బియ్యం అందిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తూ అనుకున్న సమయానికి పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బిసి, ఎంఆర్‌కి మర్మత్తులు చేపిస్తామని ఇటీవలే గంధమల్లకి క్యాబినెట్ ఆమోదం పొందామని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కృష్ణానదిలో నీటి కొరతకు కారణం గత ప్రభుత్వమే అన్నారు. 512 టిఎంసిలు ఆంధ్రాకు ఇచ్చి 299 టిఎంసిలు మాత్రమే తెలంగాణకు వచ్చేలా ఒప్పందం చేసుకున్నారని, పొత్తిరెడ్డిపాడు కెపాటిసి పెంచిన, ముచ్చికల్లు వద్ద డబుల్ నీళ్లు ఆంధ్రావారు తరలించేందుకు గత ప్రభుత్వ పాలకులు సహాయం చేశారని, మేము వచ్చాక కృష్ణానది బోర్డు యజమాన్యంలో మాట్లాడి తెలంగాణ వాటాను పెంచే విధంగా పోరాడుతున్నామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ తయారు చేసి 5 టీఎంసీల నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తరలించి ఎడమకాల్వ, ఎఎమ్ఆర్ ద్వారా నీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు రబీ సీజన్‌లో వేసి వరిగింజ ఇంటికి చేరేంత వరకు సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అనంతరం రాష్ట్ర ఆర్‌అండ్‌బిశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో రూ.2 వేల కోట్లతో పలు రోడ్లు నిర్మించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా ఉంచుతామన్నారు.ఎస్ఎల్‌బిసి సొరంగంను గతంలో వైయస్ఆర్ సిఎంగా ఉన్నప్పుడు ప్రారంభించి 30 కి.మీ పూర్తిచేశామని, బిఆర్ఎస్‌ప్రభుత్వం పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేసి మిగిలిన ప్రాజెక్టులను వదిలేసారని మా ప్రభుత్వం రంగానే ఎస్ఎల్‌బిసి సొరంగం నిర్మాణం పూర్తి చేయుటకు అమెరికా వెళ్లి ర్యాబిస్ కంపెనీలో చర్చించి పనులు ప్రారంభించామన్నారు. కానీ పనుల్లో సొరంగం కూలడం దురదృష్టకరమన్నారు. సోమవారం ఎస్ఎల్‌బిసి పనులపై సిఎంతో సమావేశంలో ఎలా ముందుకు వెళ్లాలో

మిగతా 2లో

# సోషల్ మీడియా రీల్స్ మైకం

## - ఆకర్షితులైన బాల్య దశ

## - మానసిక సమస్యలు ఎన్నో



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మారుతున్న సమాజానికి అనుగుణంగా టెక్నాలజీ వినూత్నమైన పంథాలను ఉపయోగిస్తూ రెట్టింపు దిశగా అభివృద్ధి చెందుతుంది. స్మార్ట్ సెల్ ఫోన్ ఉంటే చాలు ప్రపంచం మొత్తం అరచేతిలోకి మారిపోయింది. ఈ రోజుల్లో స్మార్ట్ సెల్ ఫోన్ లేని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో రీల్స్ చేయడం నయా ట్రెండ్ గా మారిపోయాయి. రీల్స్ చేసేవారు ఉపయోగించే భాష ప్రామాణిక అర్థం లేకుండా అశ్లీలతకు ఆజ్యం పోసే విధంగా మారిపోయింది. నచ్చినట్టుగా ఒక వీడియో తీసి సోషల్ మీడియాలో వదలడం పరిపాటుగా జరుగుతున్న పరిస్థితి. ఇలా అశ్లీల బూతులను సోషల్ మీడియాలో వినిపించే వారిపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా శిక్షించాలని మేధావి వర్గం సూచిస్తుంది. సోషల్ రీల్స్ అశ్లీల బూతులకు ఆకర్షితులైతున్న చిన్నపిల్లలు సైతం ఏదో ఒక సందర్భంలో రీల్స్ చేస్తూ తమకు తెలియకుండానే ఒక నీచమైన సంస్కృతికి దగ్గరవుతున్నారు. సోషల్ రీల్స్ పిచ్చి చదువుకునే యువతపై పెను ప్రభావాన్ని చూపుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. బాల్య దశలో ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు సెల్ ఫోన్ ఇచ్చి వారి పిల్లలను మానసిక వికలాంగులుగా తయారు చేస్తున్న పరిస్థితి. స్మార్ట్ మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలని చెప్పాల్సిన తల్లిదండ్రులే ఫోన్లను పిల్లలకి ఇవ్వడం నిజంగా సిగ్గుపడాల్సిన సందర్భంగా అభివర్ణించుకోవచ్చు. సెల్ ఫోన్ నుంచి విడుదలయ్యే రేడియేషన్ ప్రభావం చిన్నపిల్లలపై పెను ప్రమాదాన్ని చూపిస్తుందని వైద్య నిపుణులు ప్రసార మాధ్యమాల ద్వారా చాలా సందర్భాల్లో హెచ్చరించిన దాఖలాలు ఉన్నాయి. చిన్నపిల్లల దగ్గర నుండి పండు ముసలి వరకు స్మార్ట్ సెల్ ఫోన్ వాడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బాల్యదశ నుండి స్కూల్ పూర్తయ్యే వరకు విద్యార్థులకు సెల్ఫోన్లు ఇవ్వొద్దని తల్లిదండ్రులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. సోషల్ మీడియా ముసుగులో ఆన్లైన్ మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## కోదాడలో జరిగిన ఇఫ్తార్ విందులో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : ముస్లిం మైనార్టీల వెంట కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ చైర్మన్ ఎండి జబ్బర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటులో వక్ఫ్ బోర్డు యమన్ మెంట్ యాక్ట్ తేవాలని ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపీలంతా ఈ యాక్ట్ కు వ్యతిరేకంగా పోరాడుతున్నారన్నారు. కర్ణాటక ప్రభుత్వంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రం సహితం ముస్లిం మైనార్టీలకు రక్షణగా ఈ యాక్ట్ అమలు కాకుండా ముఖ్యమంత్రి సంవత్సరం మంత్రులతో చర్చించి కృషి చేస్తానన్నారు.గత రెండు దశాబ్దాలుగా కోదాడ హుజూర్నగర్ ముస్లిం మైనార్టీలతో ఎంతో ఆత్మీయత తనకు ఉందన్నారు. ఉత్తంకుమార్ ఆప్కా భాయ్ అంటూ ఉర్దూలో ప్రసంగించి ఆకట్టుకున్నారు. హుజూర్నగర్ లో షాదీ ఖానా కోదాడలో ఈద్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాను అన్నారు. ముస్లిం సోదరులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా గెలిచినా ఓడినా కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల ప్రజలే తన కుటుంబంగా భావిస్తున్నానన్నారు. ముస్లిం సోదరులకు ప్రతి ఏడాది జబ్బర్ భాయ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కోదాడ మైనారిటీ సోదరులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ సర్పంచులు ఎర్నేని బాబు పారా సీతయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ టీపీసీసీ ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, బాజాన్, బాగ్దాద్, ఎజాజుద్దీన్, మునావర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పలు హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

సూర్య

24-03-2025 సోమవారం

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని సాదువెల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల మరణించగా. తమతో పాటు చదువుకున్న బాల్య స్నేహితుడి కుటుంబ సభ్యులకు 1997-98 బ్యాచ్ పదవ తరగతి చదివిన మిత్రులు ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో పాటు చదివిన స్నేహితులకు ఏ ఇబ్బందులు వచ్చిన తాము ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకెన బాలరాజ్, సప్పిడి గంగాధర్, కుందనపల్లి మధు, కటకం పూర్ణానందం, వీరస్వామి, ఎం.శివకుమార్, శ్రీను, గణేష్ ఉన్నారు.

### వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం

# ఈ నెల 26న ఛలో ఇందిరాపార్క్

### - ఎండి ఇమ్రాన్




భువనగిరి, మేజర్‌న్యూస్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 26.3.2025 బుధవారం రోజున హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చెయాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు.ఛలో ఇంద్రపార్క్ కారిక్రమానికి జయప్రదం చేయాలని భువనగిరిలో నిర్వహించిన వంట కార్మికుల ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ కోడి గుడ్లను, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మరియు మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ.10 వేలు వెంటనే ఇచ్చి తమ హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకై ఈ నెల 26వ తేదీన ఇంద్ర పార్క్ వద్ద జరిగే రాష్ట్ర వ్యాప్త ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు నిర్మల, సంధ్య, మమత, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, పారిజాత, పుష్ప, గంగమ్మ పాల్గొన్నారు.

# ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా సన్న బియ్యం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దేవాదుల ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు నీరు ఇస్తామని తెలిపారు. రూ.100 కోట్లతో రైల్వే బ్రిడ్జిలు, రూ.140 కోట్లతో దామరచర్ల వద్ద బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి అనుమతి ఇచ్చారని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి సంక్షేమంపై నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, బాలునాయక్, బీర్ల ఐలయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్‌నాయక్,మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పెంపుతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

### కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల మాజీ అధ్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్ పెంపుతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని మునుగోడు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శతబ్దాలుగా పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. బీసీలకు విద్య ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతానికి అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేం దుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా కాంగ్రెస్ నాయకత్వం రాష్ట్రంలో పనిచేయడం హర్షణీయమన్నారు.

# పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్‌గా షేక్ రసూల్ మియా



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణానికి చెందిన షేక్ రసూల్ మియా తమిళనాడు చెన్నై నందుగల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు నిర్వహించిన ప్రవేశ పరీక్ష మరియు ఓరల్ ప్రంజంటేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 4వ ర్యాంక్ సాధించి పీ.హెచ్.డీ సీటు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 129 రాంక్ సాధించి మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి, జాతీయ స్థాయి స్విమ్మర్‌గా, కబడ్డీ ప్లేయర్‌గా రాణించి కోదాడ పట్టణ ప్రజల మన్ననలు పొందారు. ఎంజీఆర్ యూనివర్సిటికి చెందిన డాక్టర్. ఎం.మహాలింగం, ప్రొఫెసర్, అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో "శారీరక దృఢత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ మరియు అధిక-తీవ్రత విరామ శిక్షణ యొక్క వివిక్త, మిశ్రమ ప్రభావాలు".సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కో-గైడ్‌గా హైదరాబాద్ సింబయోసిస్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవిందస్వామి వ్యవహరిస్తారు అని, తనను పీ.హెచ్.డీ చేయమని ప్రోత్సహించిన అన్నయ్య డాక్టర్ హస్సన్ జానికు కుటుంబ సభ్యులు ప్రోత్సహించినట్లు తెలిపారు.

# రాజీవ్‌యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథ కం ప్రార ంభించడం హర్షణీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకుని నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని, నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది స్వయం ఉపాధి పొందేందుకు రూ.6వేల కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 4లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుండి 80 శాతం రాయితీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు




వలిగొండ, మేజర్‌న్యూస్ : ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాలమహానాడు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే గెలిపించండి




మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రజల మధ్యన ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా చైతన్య కళ యాత్ర మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ కూడలిలో కురిమేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు డబ్బుల మాయమై ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ, స్వార్ధ ప్రయోజనాలకోసం ఎన్నికలప్పుడు అలవికాని హామీలు ఇచ్చి, గెలిచిన తరువాత హామీలు అమలు చేయడంలో విఫలం అవుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ప్రలోభాలకు గురిచేసే వారికి బుద్ధి చెప్పి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల కోసం పనిచేసే వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనం శాంతి కూమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు అవారు గోవర్ధన్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,రజక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి జాతీయ పురస్కారం అందచేత

హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రబారతిలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ వారు మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చేసిన పోరాట కార్యక్రమాల పట్ల స్త్రీ శక్తి జాతీయ పురస్కారాన్ని అందచేశారు.అవార్డు అందించిన ఫౌండేషన్ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సునితా విలియమ్స్ అంతరిక్షంలో 9 నెలలు ఉండి విజయవంతం తిరిగి రావడం యావత్ భారత్‌దేశానికి గర్వించదగ్గ విషయమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు.

# ఘనంగా ప్రీతమ్ జన్మదిన వేడుకలు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం డిసిసి ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ తదితరులు ప్రీతం నివాస గృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, మాజీ సర్పంచ్‌లు తండ సత్తయ్య, చేతరాశి వీరస్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్, మండల ఉపాధ్యక్షుడు పామునుగుళ్ల రవి, కప్పే వెంకన్న, బత్తిని శేఖర్, కారుపోతుల వెంకన్న గౌడ్, దాసరి ప్రవీణ్, బండారు ప్రశాంత్ రెడ్డి, పురుగుల నర్సింహ, గడ్డం లక్ష్మయ్య, ఎండి ఆయాజ్, మెంట నగేష్, నిమ్మల శ్రీనివాస్, ఏరసానిపల్లి సందీప్,అవిశెట్టి కిరణ్, ఆకుల రవి, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## యాదాద్రిలో భక్తజన సందోహం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు, భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ధర్మ దర్శనం 2గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనం,గంట సమయం పడుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

# చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ దంపతులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు చక్రయ్య కుటుంబాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి దంపతులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, నాయకులు కనకటి పల్ల వెంకన్న, అనంతుల శ్రీను, మాతంగివెంకన్న, మహేష్, ఆగిరెడ్డి, మల్లేష్, నరేష్, రాజు, మల్లయ్య, శ్రీశైలం, రాము, శ్రీధర్, లింగయ్య, వెంకన్న, తదితర కాంగ్రెస్ పార్టీనాయకులు, కుటుంబ సభ్యులు మెంచు జయమ్మ, గునుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు25నచలో హైదరాబాద్‌లో ఇంద్ర పార్క్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, కోరుతూ మండలంలోని ఎంపీడీవో మెమోరానడం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో పరిశుభ్రం చేసే ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ఆలోచన చేయాలని, న్యాయమైన కోరికలు గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 51 జీవాన్ని రద్దు చేయాలని, ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలని, కరోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని సహాయ పంచాయతికార్యదర్శులు నియమించాలని, తదితర సమస్యల పరిష్కారం కై 25న హైదరాబాదులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, నకరకంటి రాము, ఉప్పునూతల నరసింహ, చిన్నలచ్చి స్వామి, మంటి అంజయ్య, నాగరాజు, కొండగడప నవీన్ పాల్గొన్నారు.

# భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడు వాజ్‌పేయి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడు,శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకున్న అజాత శత్రువు వాజ్‌పేయి అని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ అటల్‌బీహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో



గతంలో వాజ్‌పేయిని కలినటువంటి మాజీ కేంద్ర క్యాబినెట్ మానిటర్ మెంబర్ సర్గీయ రామినేని ప్రభాకర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభాకర్ సతీమణి నాగమణి, మండల బిజెపి సీనియర్ నాయకులు పొలిశెట్టి అంజయ్యలను మర్యాదపూర్వకంగా కలసి ఆమె శాలువాతో సన్మానించారు. వాజ్‌పేయితో వారు పొందిన సంతోషకరమైన అనుభవాల గురించి చర్చించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పోకల వెంకటేశ్వర్లు,మేకల వెంకటేశ్వ ర్లు,చిత్తలూరు సోమయ్య,రామినేని కృష్ణయ్య, జనిగల శ్రీనివాస్,తాళ్ల నరేష్,వినయ్,బాటసారి, పల్లి జగన్నాధం, శ్రీనివాస్,రామినేని భూలోకరావు పాల్గొన్నారు.

# 11 సంవత్సరాలుగా చావా ఫౌండేషన్ శ్రీ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం




వలిగొండ, మేజర్‌న్యూస్ : పల్లె పల్లెకు వైద్యం 118వ క్యాంప్‌ను ఆదివారం వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చావా రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్యం విషయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమంలో 200 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పైళ్ల మల్లారెడ్డి, కే.జంగారెడ్డి శ్రీ ఆర్కే హాస్పిటల్ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన శంకర్ నాయక్‌ని గుర్రంపోడు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు వస్తుందనడానికి శంకర్ నాయక్‌కి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడమే నిదర్శనంగా చెప్పొచ్చన్నారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యులు పోలా వెంకన్న, తిరుగుడు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



విజిపి వెంచర్‌లో గ్రామపంచాయతీకి కేటాయించిన

# నాలుగు ఎకరాల స్థలాన్ని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండల పరిధి విజిపి వెంచర్‌లో గ్రామపంచాయతీకి కేటాయించిన నాలుగు ఎకరాల స్థలాన్ని విక్రయించిన వారిపై, సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 40 ఎకరాల విజిపి వెంచర్‌ను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో డిటిసిపి అప్రూవల్ లేఅవుట్ ద్వారా సర్వే నెంబర్ 402,403లతో పాటు 395,396లలో కొంత భాగం మొత్తం సుమారు 40 ఎకరాలతో వెంచర్ చేసిన సందర్భంగా డిటిసిపి నామ్స్ ప్రకారం గ్రామపంచాయతీకి 10శాతం స్థలాన్ని కేటాయించారని అన్నారు. ఈ మధ్యకాలంలో కేటాయించిన ఆ నాలుగు ఎకరాల స్థలాన్ని ప్లాట్లుగా చేసి విక్రయించారని తెలిపారు. గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలాన్ని విక్రయించిన వారిపై వారికి సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రయించిన స్థలంలో 391,392,393,394 ప్లాట్లలో ఒక్కో రూము నిర్మించినట్లుగా రిజిస్ట్రేషన్ ఆఫీసులో మ్యాపు చూపించి రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. ఇట్టి ప్లాట్లను ఇడ్ల నిర్మాణం అయినట్లుగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి నెంబర్లను కేటాయిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేశారని తెలిపారు. ఇదే విజిపి వెంచర్‌కు ఆనుకొని 2004లో సిపిఎం చేసిన పోరాటం ఫలితంగా ఏర్పడ్డ ఇందిరమ్మ కాలనీలో సొంత ఇండ్లను నిర్మించు కున్నవారి దగ్గర ఇంటి ఆస్తి పన్నును సిబ్బంది వసూలు చేసి ఇంటి నెంబర్లను కేటాయించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాత్రం ఇట్టి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా కేవలం రివిజన్ రికార్డులో మాత్రమే నమోదు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. అధికారులు వాస్తవంగా ఉన్న ఇండ్లను ఎందుకు ఆన్‌ఐలన్‌లో నమోదు చేయడంలో లేదో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శిపైన, మండల పంచాయతీ అధికారిపై, విరికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని వివిధ కాలనీలో సొంత ఇండ్లు నిర్మించుకొని ఆస్తి పన్ను చెల్లిస్తున్నారో వారి వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ చేసే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు దండెబోయిన శ్రీశైలం, మేగోటి బిక్షపతి, రాంబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు ఆస్తి పన్ను కాలంలో చెల్లించాలి

## – మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణ ప్రజలు మున్సిపాలిటి ఆస్తి పన్నును సకాలంలో చెల్లించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాకాలంగా బకాయి పన్నులు ఉన్న ఆస్తుల జప్తును ఎదుర్కొవలసి వస్తుందన్నారు. ఆస్తి పన్ను చెల్లించేవారు మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత వార్డు అధికారిని సంప్రదించాలన్నారు. సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఆస్తి పన్ను చెల్లించని వారిపై చట్టపరమెన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

బూర్గు మణికంఠ ఆధ్వర్యంలో ఘనంగా

# ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంపీ రఘునందన్ రావు అన్న జన్మదిన వేడుకలను, బూరుగు మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించినారు. ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగన్న అభిమాని రాజబోయిన శేఖర్, సాదినేని ఉపేందర్ పటేల్, గజ్జి నరేష్, తోటకూర వెంకటేష్, జ్ఞానేశ్వర్, రంగ బాలు గౌడ్, గజ్జి నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు

చండూరు, మేజర్‌న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్న చండూరు పట్టణ ముస్లింలకు చండూరు యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్ పాష ఆధ్వర్యంలో చండూరు ముస్లిం సోదరులకు, చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులకు మసీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. అనంతరం యం.డి. నిరంజన్ అలీ విద్యుత్ రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ శాలువాలతో పట్టణ కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కోడిగిరి బాబు, కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, నల్లగంటి మల్లేశం, కలిమికొండ జనార్ధన్, మారయ్య, మాస కృష్ణ, ఇరిగి వెంకన్న, బెల్లంకొండ శేఖర్, ఆంజనేయులు,మత గురువు ముజాహిద్, ఖమ్రుద్దీన్, కరెంటు షరీఫ్ పాష, సయ్యద్ జావేద్, ఎజాస్, సాదక్, రహీం బాబా, జిన్నా, హైమద్, జమీల్, సజ్జూ, వాజిద్ ,చాంద్ పాష, గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజల గొంతుకయ్యే ఎందుకే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్దరించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్
- రామన్నపేట ప్రజా సమస్యలపై ప్రారంభమైన పాదయాత్ర





రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభ సభ కొమ్మాయిగూడెంలో జరిగింది. ప్రారంభ సభకు ముఖ్య అతిధిగా హాజరైన జాన్ వేస్లీ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక ప్రజా వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని, ఆయన అన్నారు. ఎన్నికలు జరపకపోవడంతో గ్రామాలకు నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందాన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఒకే ఆర్థిక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. ఇటీవల పెట్టిన కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయించకుండా ఎలా అమలు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలిచ్చింది కానీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులను నమ్మించి వందలాది ఎకరాలను కొనుగోలు చేసి ప్రజల ప్రాణాలు తీసే కాలుష్య పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటే సిపిఎం ఊరుకోదని, ఆయన అన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు పెంచి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని, ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ మండలంలో అనేక గ్రామాలకు రోడ్ల సౌకర్యం, బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరమని అన్నారు. దశబ్దాలు గడుస్తున్నా ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి నీరు అందివ్వక పోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. కాంట్రాక్టర్లకు వర ప్రదాయనిగా మారింది తప్ప పూర్తి కావడం లేదన్నారు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారని, జాన్ వెస్లి అన్నారు.

***ప్రజా సమస్యలు పరిష్కరించేదాకా పోరాటం ఆగదు...***

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించే దాకా సిపిఎం పోరాటం ఆగదని, సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలని అధ్యయనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడడమే ప్రజా చైతన్య పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. రామన్నపేట గతంలో నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా విలసిల్లి ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు. ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా పునః రుద్దరించాలి అన్నారు. తరలిపోతున్న ప్రభుత్వ కార్యాలయాలను కాపాడాలని, ఆయన అన్నారు. ప్రజా సమస్యల పై జరిగే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని, యండి జహంగీర్ అన్నారు. అంబుజా సిమెంట్ ప్రతిపాధిత స్థలం గేటు ముందు రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, పాదయాత్ర బృందంతో కలసి నిరసన తెలిపారు. రామన్నపేట మండల కేంద్రంలో భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణారెడ్డి, పాదయాత్ర బృందం సభ్యులు జిల్లా జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గొరిగే సోములు, బోడిగే రజిత, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ వనం ఉపేందర్, బల్గురు అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కల్లూరి నగేష్, మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 94వ వర్ధంతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటి సామ్రాజవాదులను గడగడలాడించిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమి వేసేందుకు తన ప్రాణాలను బలిదానం చేసిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని కొనియాడారు. దేశంలో యువత సంక్షేమం ఉపాధి కొరకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో నెలకొల్పుతున్న విషపూరిత హాని కలిగించే రసాయన పరిశ్రమల అనుమతులకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఫార్మా పరిశ్రమలకు వ్యతిరేకంగా ప్రజలను యువతను చైతన్యం చేసి రానున్న రోజులు ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపేందుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పర బోయిన సతీష్, బండారు శంకర్, మండల కార్యదర్శి చాపల శ్రీను, దుబ్బ వెంకన్న, తిరందాసు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పుల్కరం ఆంజనేయులు, గోస్కొండ మల్లేష్, చాపల విప్లవ కుమార్, బొలుగురి వంశీ, పగిళ్ల బాబు, జి.రాము, ఏ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం మాల్ గ్రామంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి



వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ నాటి తరానికే కాదు నేటి యువతకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని ప్రాణ త్యాగం చేసిన సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ల దేశ స్వతంత్రం కోసం పోరాడిన అత్యంత విప్లవకారులు విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్రం చిందించగలరని భావించిన భగత్ సింగ్ ఒకరు 1929 ఏప్రిల్ 8న పార్లమెంటు హాల్లో తమ స్వతంత్య కాంక్షలు తెలియడానికి బాంబు వేషం తప్ప ఎవరిని హత్య చేయటానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసింది. మార్చి 23న ఉరిశిక్ష వేయడం జరిగింది. దేశం కొరకు ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు శుక్దేవ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగటమే నేటి యువత కర్తవమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, గణేష్, కృష్ణయ్య, శీను, యాదయ్య పాల్గొన్నారు.



**మర్రిగూడ :** స్వాతంత్రం కోసం పోరాటం చేసిన వీర యోధులు అతి చిన్న వయసు లో అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ మహ నీయుల వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. సిపిఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు. మండల వ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈద రాములు, ఆకుల రఘుమయ్య, ఎండి షర్ఫుద్దీన్, పగడాల లింగయ్య, వంపు యాదయ్య, వంపు వెంకట్, పగడాల అంజయ్య, యాచారం నరసింహ, బూడిద సురేష్, రమావత్ సోనీ, గిరి, ఎడ్ల ముత్తయ్య, మల్లయ్య తదితరులు హాజరయ్యారు.

**భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయ



ఆవరణలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవుల 94వ వర్ధంతి కార్యక్రమంలో వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పేరబోయిన మహేందర్, వస్తువుల అభిలాష్లు మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమానికి ఆకర్షితులై స్వాతంత్ర్య పోరాటంలో యువకులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసిన గొప్ప నాయకుడని తుపాకులను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన దేశభక్తులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు అని అన్నారు. వారి యొక్క స్ఫూర్తితో నేటి యువత డ్రగ్స్, బెట్టింగ్లకు పాల్పడకుండ ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు దాసరి లక్ష్మయ్య, యువజన విద్యార్థి నాయకులు పల్లెపాటి వంశీ,పుల్లూరు సురేష్ తేజ, ముదిగొండ ఠాగూర్,అంకం నగేష్,అనంతుల నరసింహ, అర్జున్, ఎర్నేస్ పాల్, మనోహర్, సాయి కిరణ్ లక్ష్మణ్, అనంతుల నరసింహ, తోటకూర శేఖర్, కంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** అశుభ్రమైన పాలకులకు భగత్ సింగ్ స్ఫూర్తి తోటి గట్టి బుద్ధి



చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 94 వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి, సిపిఎం కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్య పోరాటంలో భగత్ సింగ్ చరిత్ర ఒక జీవిత విప్లవం అన్నారు. భగత్ సింగ్ 1907లో పంజాబ్‌లో జన్మించి, ఆయన కుటుంబం స్వాతంత్ర్య పోరాటానికే అంకితమైందన్నారు. చిన్నతనం నుంచే ఆయన బ్రిటిష్ దౌర్జన్యాలను చూస్తూ పెరిగిన భగత్ సింగ్ బాల్యంలోనే ఆయన గాంధీజీ నడిపిన అసహకార ఉద్యమాన్ని గమనించి (సహాయ నిరాకరణ ఉద్యమం), స్వదేశీ వస్త్రాలు ధరించడం మొదలుపెట్టారు అని తెలిపారు. చౌరి చౌరా ఘటన తర్వాత గాంధీ ఉద్యమం వెనక్కి తగ్గడంతో, భగత్ సింగ్ ఇంకొక మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. అనేక మంది స్వాతంత్ర్య సమర యోధులు త్యాగం చేశారు. దేశంలో సమానత్వాన్ని, న్యాయవ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకోవడమని "ఇంకలాబ్ జిందాబాద్" అనే నినాదం, ఆయన సమాజ మార్పు కోసం చేసిన తపనకు ఒక నిదర్శనం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, కట్ట లింగస్వామి, పగిళ్ల మధు, చికూరి బిక్షం, పగిళ్ళ పరమేష్, యాసరాని వంశీకృష్ణ, వంటేపాక అయోధ్య, వంటేపాక రమేష్, యట శ్రీకాంత్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** భగత్‌సింగ్ త్యాగం యువతకు మార్గదర్శకమని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం నాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవయోధుడు,స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ ఆలోచనలు సమాజానికి, యువతకు ఎంతగానో అవసరమన్నారు. కార్యక్రమంలో షేక్ సైదా, వీరస్వామి, గోపి,అంజిరెడ్డి,నరసింహారావు, బాలయ్య, నరసింహారెడ్డి, నరేష్, వినోద్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు భగత్‌సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, సాయి,శ్రావణ్, శివాజీ,మదన్,కార్తీక్, ప్రేమ్‌చందు పాల్గొన్నారు.

**కోదాడ :** బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణా



లర్పించిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ ఆత్మ త్యాగాలుఅజరామరమని ప్రజా చైతన్య వేదిక బాధ్యులు రాయపూడి వెంకటేశ్వరరావు పందిరి నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. విప్లవం వర్ధిల్లాలి సామ్రాజ్యవాదం నశించాలని ఇంగ్లాండ్ పార్లమెంటులో భగత్ సింగ్‌తో పాటు రాజగురువు సుఖదేవులు నినాదాలు చేశారని పేర్కొన్నారు. నేడు మతోన్మాద శక్తులు సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. స్వాతంత్రోద్యమంలో ఏమాత్రం పాత్రలేని మతోన్మాద శక్తులు రెచ్చగొట్టి నేడు మత ప్రమీయదేశంగా మార్చేందుకు కుయుక్తుల పన్నుతున్నారన్నారు. దేశంలోని విద్యార్థి యువజన మేధావులు ఈ దుశ్చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.. ఈ సమావేశంలో హరి కిషన్ రావు, బడుగుల సైదులు, మస్తాన్, రాపర్తి రామ నరసయ్య, రాఘవరెడ్డి, రాధాకృష్ణ, ఉదయగిరి,వేణు బాబు, జాఫర్, లక్ష్మీనారాయణ, హనుమంతరావు, కాజా, రవి పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజు గురు,




సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టే మహోన్నతమైన పోరాటంలో పాల్గొనడంతో పాటు దేశ యువకులందరికి ఎంతో స్ఫూర్తిదాయకముని అన్నారు భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్‌లు తమ చిన్న వయసులలోనే ఉరికంబాన్ని ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో అంతటి త్యాగాలు అవసరం లేకున్న , కనీసం తమ హక్కుల కోసమై గలవేత్తవలసిన యువత ఈ దేశంలో యువత పెడదారిన పడుతుందని మద్యం మత్తు డ్రగ్స్, బెట్టింగులకు పాల్పడుతూ చెడు వ్యసనాలకు అలవాటై యువత చిన్న భిన్నం కావలసిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడ్డది. వీటి అన్నింటికీ కారణం యువతకు ఉపాధి లేకపోవడం అందుకే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్‌ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కనక బోయిన ఆంజనేయులు, సుదగాని మచ్చగిరి, నలబాల సోమేశ్, నవీన్, నరేష్, బైకాని మల్లేష్, దుంప సంపత్ పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో**

భగత్ సింగ్ యొక్క వర్ధంతి, జయంతులను భారత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఆయన యొక్క వీరోచిత పోరాటాన్ని నేటి తరానికి చెప్పేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేశ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరిలు అన్నారు. అదివారం షాహిద్ భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించి స్థానిక రేణుకా దేవి, అభయ ఆసుపత్రులలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాంతంత్ర కోసం అతి చిన్న వయస్సులో నవ్వుతూ ఉరికంబాన్ని ఎక్కిన విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ అనీ, తాను మరణించి శతాబ్దం సమీపిస్తున్న కూడా ఆయన యొక్క త్యాగాల పరిమళాలు నేటికి ఈ దేశంలో విస్తరిస్తున్నాయని అన్నారు. స్వాతంత్రం ఆకాంక్షను బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేయడం కోసం పార్లమెంటు పైన బాంబును సైతం వేసిన నిజమైన దేశ భక్తుడు భగత్ సింగ్ అనీ అన్నారు. నేడు ఏనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని మతోన్మాదులు మేము నిజమైన దేశభక్తులం అంటూ చెలామణి అవుతున్నారని మతోన్మాదులకు, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు మారబోయిన ముత్యాలు, సందీప్,వేముల జ్యోతిబసు, మైసోళ్ల నరేందర్, క్రాంతి కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ 94వ వర్ధంతి



హాలియా, మేజర్‌న్యూస్ : దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల త్యాగం మరువలేనిది. ఆదివారం నాడు అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్‌ల 94 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదుల బారినుండి భారత దేశ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరి కొయ్యను ముద్దాడి అమరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగం మరువలేనిది, వారి దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. నిస్వార్థంగా, నిజాయితీగా ధైర్యంగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి ఇరవై మూడేళ్ళ వయసులోనే ప్రాణత్యాగం చేసిన మహానీయులు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తులు షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్‌దేవ్‌లు అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్ఐ యడవెల్లి సోమశంకర్, మాజీ జాతీయ కబడ్డీ క్రీడా కారులు యడవెల్లి రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్ చనగళ్ల యల్లయ్య, మాజీ వార్డు సభ్యులు, యడవెల్లి సైదులు, చనగళ్ల శ్రీనివాస్, యడవెల్లి రమేష్, యడవెల్లి సునీత, యడవెల్లి విజయ్, యడవెల్లి మణి తేజ్,మేగావత్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

***హుజూర్‌నగం రూరల్ :*** మా దేహం ముక్కలైన భరిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు



కానీవ్వమంటూ నినదించిన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధులు కామ్రేడ్ భగత్‌సింగ్ అని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యం కోసం నవ్వుతూ ఉరికంబాలెక్కిన యువకిశోరాలు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్‌ల 94 వర్ధంతి సందర్భంగా 2 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ చిన్నతనం నుండే దేశభ క్తి కలిగి ఉన్నాడని,అతని త్యాగం బ్రిటిష్ పాలన నుండి విముక్తి మాత్రమే కోరుకోలేదని,అతను సామాజిక విప్లవాని కోరుకున్నాడని,ఇంకిలాబ్ జిందాబాద్ నినాదం ద్వారా సమాజంలో ఉన్న అన్ని రకాల అన్యాయాలను తుడిచిపెట్టాలని కోరుకున్నా డని అన్నారు.భగత్‌సింగ్ స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు బ్రహ్మం,శ్రీను,మురళి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు,వీరస్వామి,సోమయ్యగౌడ్, వీరబాబు, వెంకన్న,వెంకటి, వీరబాబు,పర్వతాలు పాల్గొన్నారు.

***చౌటుప్పల్ :*** మహానీయుల త్యాగాలను స్మరించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ అల్లుబెల్లి



నర్సిరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94 వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అతిచిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్లను ముద్దాడిన మహానీయులని కొనియాడారు. పునికి పుచ్చుకుని పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ప్రారంభించిన భగత్‌సింగ్ ప్రాణ త్యాగాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యంలో నేటికి అందరికి ఉచిత విద్యా,వైద్యం అందించకపోవడం పాలకుల పరిపాలన కారణమని అన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయ్‌మోహన్,ఎస్ఐ యాదగిరి, జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, లావుడియా రాజు, బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, నరేష్, సుజిత్, ప్రకాష్, శ్రీనివాస్,సుందర్ పాల్గొన్నారు.

***సంస్థాన్ నారాయణపురం :*** భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని నేతాజీ



యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు యువకులకు సూచించారు. నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం నేతాజీ యుజవన సమాఖ్య ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ నల్గోండ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శభిరాన్ని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు ప్రారంభించారు. ఈ రక్తదానం శిభిరంలో గ్రామానికి చెందిన 50 మందికి పైగా యువకులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా యువజన సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ఎన్నో గోప్ప సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందరకీ ఆదర్శంగా ఉండాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య కన్వీనర్ పందుకు కార్తీక్ గౌడ్, కో కన్వీనర్లు గంగాపురం సాయిగౌడ్, మొగుదాల ప్రదీప్ గౌడ్, చిలువేరు కుమారస్వామి, చిలువేరు మల్లికార్జున్, సభ్యులు చిలువేరు సంజీవ, సురేష్, శేఖర్, వివిధ పార్టీలకు నాయకులు బచ్చనగోని గాలయ్య, కురిమిద్దె శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్. చిలువేరు అంజయ్య. ఉప్పల లింగస్వామి, కోన్‌రెడ్డి నర్సింహ్మా, కలకొండ సంజీవ, కొండూరి వెంకన్న, తదితరలు పాల్గోన్నారు.

***నేరేడుచర్ల :*** సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్‌ల




94వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగండ్ల నగేష్ మాట్లాడుతూ మా దేహం ముక్కలైన భ రిస్తాం కానీ ఈ దేశాన్ని ముక్కలు కానీవ్వ మంటూ నినదించిన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధులు కామ్రేడ్ భగత్‌సింగ్ అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు నీలా రామ్మూర్తి, కొండపల్లి వరలక్ష్మి,పాతూరి శ్రీనివాసరావు, షేక్ ఆఫీస్, శ్రీను, గుర్రం యేసు, బొల్లేపల్లి శ్రీను, కోదాటి సైదులు, షేక్ అబ్బాస్ పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి వైద్య బృందంచే కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రిటైర్డ్ ఎంఈవో పోటు సీతారామయ్య ప్రారంభించారు. శిబిరంలో అనుభవజ్ఞులైన షుగర్, ఫిజిషియన్, హెమటాలజిస్ట్, గైనకాలజీ,పిడియాట్రిషన్ వైద్యులు పాల్గొని గ్రామ ప్రజలకు సూచనలు, సలహాలు ఇచ్చి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేకల నాగే శ్వరరావు, చనగాని సాంబయ్య,కందుల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య, చనగాని రామయ్య, వీసాల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఆక్రమణలపై చర్యలేవీ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని శాంతినగర్ ప్రధాన రహదారి వెంట అక్రమ నిర్మాణాలు చే పట్టి రాకపోకలకు అంతరాయం కలిగించే విధంగా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు. పట్టణంలని ప్రధాన కూడళ్ల వద్ద, మరికొన్ని చోట్ల ఆక్రమణదారులు మున్సిపాలిటి నిబంధనలకు విరుద్దంగా యథేచ్ఛగా ఆక్రమణలు చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించే పరిస్థితులు ఏర్పడుతున్నప్పటికి మున్సిపాలిటి అధికారులు, సిబ్బంది మాత్రం నిత్యం ఆక్రమణ దారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఒకరిని చూసి మరొకరు ఇలా ఆక్రమణలు చేస్తూ పోతుంటే కోట్ల విలువచేసే అభివృద్ధి నిధులతో విశాలమైన రోడ్ల నిర్మాణం చేపట్టినప్పటికి రాకపోలకు వాహనదారులకు ఇబ్బందులు తప్పవని ఇప్పటికై పలుచోట్ల భారీ వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతుంది.ఒకరిని చూసి మరొకరు ఇలా ఆక్రమణలు చేస్తూ పోతే ఇక ప్రయోజనం శూన్యమని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆక్రమణలు వెంటనే తొలగించి వాహనదారులకు, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.ఇదే విషయంపై వివరణ కోసం మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేయగా స్పందించలేదు.

# ఇండియన్ నేవీ ఉద్యోగానికి ఎంపికైన అభిషేక్

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాయలయంలో ప్రధాన అర్చకులు పనిచేస్తున్న కమల్‌కుమార్ కుమారుడు అభిషేక్ చిన్న వయస్సులోనే నేవీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.రామయ్య డిఫెన్స్‌లో ఇంటర్ పూర్తిచేసినంతరం గత జూలైలో ఆలిండియా నేవీ ఎస్ఎస్ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ రాయగా మార్చి నెలలో ఫలితాలు రావడంతో అభిషేక్ః ఇండియన్ నెవీ సీనియర్ సెకండరీకి ఎంపికయ్యాడు. ఇండియన్ నేవీకి అభిషేక్ ఎంపిక కావ డం పట్ల రామయ్య డిఫెన్స్ అకాడమి డైరక్టర్ రామయ్య, శ్రీనివాస్, శంకర్, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్,రంగయ్య, సక్కుబాయి, రాజ్యలక్ష్మి, తల్లిదండ్రులు, బంధువులు అభినందించి ఆదివారం ఆలయ ప్రాంగణంలో అభిషేక్‌ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అకాడమి డైరక్టర్ రామయ్య మాట్లాడుతూ తమ అకాడమి నుండి ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో ఇండియన్‌నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికవుతున్నట్లు తెలిపారు. డిఫెన్స్ అకాడమిలో ఒక సంవత్సరం జాబ్‌కోర్సు ఎంచుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ గ్యారెంటీ అన్నారు. ఇండియన్ నేవికి ఎంపిక కావడానికి అభిషేక్ చాలా కష్టపడ్డాడని సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేసి అభిషేక్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# సమాజసేవలో అలుపెరగని శ్రామికుడు హామీద్ షేక్

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః నియోజకవర్గ కేంద్రానికి చెందిన స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సామాజిక కార్యకర్త షేక్ హామీద్ సమాజ సేవలో అలుపెరగని శ్రామికుడు.రెండు దశాబ్ధాలకు పైగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఆయన సూపరిచితుడు. 23 వేలకు పైగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం, పేదరిక నిర్మూలన కోసం అవిరామ కృషి చేస్తున్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు అనేక పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఆయన నిర్వహించిన వేలాది కార్యక్రమాలు ప్రముఖుల దృష్టిని ఆకర్షించాయి. వేలాది కార్యక్రమాలు నిర్వహించినప్పటికి సాధారణ వ్యక్తిత్వం ఆయన సొంతం. ఏనాడు ఒక్క అవార్డు,రివార్డు కోసం ప్రాకులాడని అసాధారణ వ్యక్తి. సమాజ సేవకులకు స్ఫూర్తి ప్రధాత మార్గదర్శి ఆయన నిర్వహించే కార్యక్రమాలు అద్వితీయం. కొవిడ్ -19 లాంటి విపత్కర పరిస్థితుల్లో దాతల సహకారంతో 3 వేల కుటుంబాలకు పైగా నిత్యవసర సరకులు, బియ్యం, పాలు, కూరగాయలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆదుకునేందుకు ఆయన చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం.దాతల సహకారంతో ఆరేళ్లలో 16 వేల కుటుంబాలకు పైగా రంజాన్ కిట్లను పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు. అందరి నోటా ఒకటే మాట సమాజ సేవలో అలుపెరగని శ్రామికుడు హామీద్ షేక్.

# ఆరుగ్యారెంటీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీ ల హామీలను విస్మరించిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యల్లగిరిలోని రెక్కల సత్తిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బిజెపి మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన జరిగిన బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు., రాబోయే రోజుల్లో మునుగోడులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను ఈ నెల 25 నుండి గ్రామాల్లో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి రైతులకు నీరు అందించే విషయంలో బిజెపి ఎప్పుడైనా సిద్ధమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని ప్రజలోక్లి తీసుకెళ్లి చట్టం ద్వారా ఆదాయంతో పాటు సమయం కలిసి రావడం, ఎన్నికలకు అయ్యే ఖర్చును తగ్గించుకోవడం జరుగుతుందని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో బిజెపి నాయకులు దూడల భిక్షంగౌడ్, రమణగోని శంకర్, కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, కాయితి రమేష్, భూపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, స్వప్న, మాధవి,గౌతమ్ పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గోపాల్‌రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి పరిధిలోని లక్కారంలోని ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన చండూరు మండల సింగిల్ విండో చైర్మన్ బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి దంపతుల కుమారులు పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, గుండెబోయిన ఐలయ్య, నాయకులు పాల్గొన్నారు.

# వార్డులలోని సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్: మున్సిపాలిటి పరిధిలోని 9,10 వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు దండా అరుణ్‌కుమార్ అన్నారు.సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయా వార్డులలో ఆయన సిపిఎం నాయకులతో కలసి పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నకొండూరు రోడ్డును డబుల్‌రోడ్డుగా మధ్యంతరంగా ఆగిపోవడం జరిగిందని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 10వ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, వార్డు కార్యదర్శి గుణముని ఐలయ్య, కందగట్ల ఆనంద్, నెలికంటి నరసింహా, శ్రీను,రహీం, రాములు, కృష్ణ,వార్డుల ప్రజలు పాల్గొన్నారు.




# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు కురుమలు తరలిరావాలి

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కమిటి సభ్యులు



బీబీనగర్,మేజర్,న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు కురుమలు భారీగా తరలిరావాలని విగ్రహా కమిటి చైర్మన్ సోమ్ రమేష్ కురుమ పిలుపునిచ్చారు.ఆదివారం మండలకేంద్రంలో విగ్రహ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టిన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,తదితరులు హాజరవుతారని తెలిపారు.ఈకార్యక్రమంలో జాన సత్యనారాయణ,మండల కురుమ అధ్యక్షులు సోమ ముత్యాలు,ఉపాధ్యక్షులు మంగ అశోక్,ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం,భువనగిరి మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య,అఖిలభారత జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య,ఎర్రం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బీబీనగర్,మేజర్,న్యూస్: మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మండల పరిధి అన్నంపట్ల శివారులో మండువ హోమ్స్‌లో అధ్యక్షులు కాసుల ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.తమ బ్యాచ్‌లో 116 మందికి సంవత్సర కాలపరిమితిలో కూడిన ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకున్నారు.అందులో 10 మందికి బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి తన సొంత నిధులతో పాలసీ చేయించి తన స్నేహితుల పట్ల ఉన్న స్నేహభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోషియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీ గ్రూప్-1కు ఎంపికైన రామడుగు గ్రామవాసి

హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా అనుముల మండలం రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి రవీందర్ రెడ్డి,గీత దంపతుల కుమారుడు బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్-1కు 506.5 ఎంపికయ్యారు. వీరిని సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు శాలువాతో సత్కరించి అభినందించారు.రవీందర్ రెడ్డి ప్రస్తుతం ఏసీపీ సైబర్ క్రైమ్ బ్రాంచ్ సైబరాబాద్ విధులు నిర్వహిస్తున్నారు. శాంతన్ కుమార్ రెడ్డి గ్రూప్-1 కు ఎంపికకావడం పట్ల గ్రామ ప్రజలు,బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రీన్ కార్డ్ ఉన్నా వెళ్ళిపోవాల్సిందే..!

## ట్రంప్ మాస్టర్ స్ట్రోక్

వాషంగ్టన్: అమెరికాలో గ్రీన్‌కార్డ్ వచ్చిందంటే చాలు.. జీవితంలో ఇక సాధించాల్సింది ఏదీ లేదు అనేంతగా ఆనందిస్తారు చాలా మంది. ఒక విధంగా అది నిజం కూడా. గ్రీన్‌కార్డ్ అంటే అమెరికాలో పర్మినెంట్ రెసిడెంట్ అయినట్లే లెక్క. ఉద్యోగం ఉన్నా లేకపోయినా అమెరికాలో హాయిగా జీవించడానికి వీళు అర్హులు. అయితే, ఇప్పుడు వీళ్లను కూడా కలవరానికి గురిచేస్తోంది ట్రంప్ ప్రభుత్వం. గ్రీన్‌కార్డ్ హోల్డర్లను పరిశీలన పేరుతో కంగారు పెడుతున్నారు యూఎస్ అధికారులు. చిన్ని పొరపాట్లు ఉన్నా తరిమేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. కొందరినైతే బలవం తంగా సంతకాలు చేయించుకుంటున్నారని సమాచారం. ఇంతకీ, అమెరికా లో ఏం జరుగుతోంది..? గ్రీన్ కార్డ్ హోల్డర్లు టార్గెట్ గా ట్రంప్ ప్రభుత్వం ఎలాంటి చర్యలకు దిగుతోంది..? గ్రీన్ కార్డ్ హోల్డర్లు సేఫేనా..?

**గ్రీన్ కార్డ్ హోల్డర్లే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం బెదిరింపులు**

అమెరికాలో భారతీయులకు డొనాల్డ్ ట్రంప్ టెన్షన్ పట్టుకుంది. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదంతో భారీ మెజారిటీతో ట్రంప్ రెండోసారి దిగ్విజయం సాధించిన తర్వాత.. వలసదారుల్ని టార్గెట్ చేసింది ట్రంప్ ప్రభుత్వం. మొదటి స్టెప్‌లో.. అక్రమంగా అమెరికాలో ఉంటున్న విదేశీ యుల్ని వారి వారి దేశాలకు పంపించేస్తామనే పేరుతో.. సంకెళ్లు వేసి మరీ తరిమేశారు. ఇప్పుడు, ట్రంప్ ప్లాన్ లో ఎవ్వరూ ఊహించని రెండో దశ ప్రారంభం అయినట్లుంది. అయితే, ఇది మరింత దారుణంగా అమెరికా చట్టాలను కూడా వ్యతిరేకించడం విశేషం. అమెరికాలో గ్రీన్ కార్డ్ హోల్డర్లే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది.

**భారతీయులుపై ఈ ప్రభావం అధికం**

అమెరికాలో గ్రీన్ కార్డ్ వచ్చిందంటే అక్కడ శాస్వత నివాసానికి అనుమతి దక్కినట్లే..! అమెరికా పౌరులకున్న హక్కులే దాదాపు వీరికీ వర్తిస్తాయి. నిజానికి, అమెరికన్ డ్రిమ్లో గ్రీన్‌కార్డ్ సాధించడమే తుది విజయమని అనుకుంటారు చాలా మంది వలసదారులు. అయితే, ఇప్పుడు ఆ కల మొత్తానికి ట్రంప్ ఎసరుపెడుతున్నారు.ట్రంప్ వలస విధానం వల్ల గ్రీన్‌కార్డ్ హోల్డర్లు అమెరికాలో బట్టలువిప్పి తనిఖీ చేయించుకోవాల్సి వస్తోంది. కొన్ని నెలలు సొంత దేశంలో ఉండి, తిరిగి అమెరికా వెళ్తుంటే.. తీవ్రమైన విచారణను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎయిర్ పోర్టోనే కఠినమైన పరిశీలనకు గురౌతున్నారు. ముఖ్యంగా, అమెరికా వలసదారుల్లో అధికంగా ఉన్న భారతీయు లుపై ఈ ప్రభావం అధికంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

**దశల వారీగా తనిఖీల సంఖ్యను పెంచుతూ ఇబ్బందులు**

ఇటీవల, బయట నుండి యుఎస్కు తిరిగి వెళ్తున్న గ్రీన్ కార్డ్ హోల్డర్లలో కొంతమందిని, యుఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారించినట్లు పలు మీడియా నివేదికలు వెల్లడించాయి. భారతీయులతో సహా గ్రీన్‌కార్డ్ హోల్డర్లను ఎయిర్ పోర్టుల్లో రాత్రిపూట నిర్బంధిస్తున్నారనీ.. దశల వారీగా తనిఖీల సంఖ్యను పెంచుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆందోళనలు వస్తున్నాయి. దీనికి తోడు.. ఇటీవల, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ సహా అమెరికాలోని అగ్ర రాజకీయ నాయకులు కొందరు.. గ్రీన్ కార్డ్ హోల్డర్లకు యుఎస్‌లో ఉండటానికి నిరవధిక హక్కు లేదంటూ సంచలన కామెంట్లు చేశారు.

**యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ప్రకారం..**

అమెరికా ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే వారిని బహిష్కరించే హక్కు ఉందని కూడా హెచ్చరించారు.ఈ మాటను కేవలం వైస్ ప్రెసిడెంట్ వాన్స్ మాత్రమే కాదు.. ఆయన భార్య, భారతీయ-అమెరికన్ అయిన ఉషాబాలా చిలుకూరి వాన్స్ కూడా చెప్పడం విశేషం. నిజానికి, గ్రీన్‌కార్డ్‌ని అధికారికంగా శాశ్వత నివాసానికి అర్హతగా చెబుతారు. యూఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్- ప్రకారం.. ఒక వ్యక్తి యునైటెడ్ స్టేట్స్‌లో శాశ్వతంగా నివసించడానికి, పని చేయడానికి ఈ కార్డ్ అనుమతి ఇస్తుంది. అయినప్పటికీ.. గ్రీన్ కార్డ్ హోల్డర్లపై ఎందుకు ఎక్కువ పరిశీలన జరుగుతోందనేది ఇప్పుడు ఆందోళనకు కారణం అవుతోంది.

**భారతీయ గ్రీన్ కార్డ్ హోల్డర్లలో ఎక్కువ ఆందోళన**

ప్రస్తుతం, అమెరికాలో ఎవరెవరికి గ్రీన్ కార్డ్ ఉందీ అనే దానిపై యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఇది ముఖ్యంగా భారతీయ గ్రీన్‌కార్డ్ హోల్డర్లను ఎక్కువ ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి కారణం లేకపోలేదు.. ఇటీవల, ఒక గ్రీన్‌కార్డ్ హోల్డర్‌ను ఎయిర్‌పోర్టులోనే బట్టలు ఊడదీసి, నిర్బంధించారనే వార్త వైరల్ అయ్యింది. ఈ క్రమంలో, "సెకండరీ తనిఖీలు", "హింసాత్మక విచారణలు" జరుగుతున్నాయని, మీడియా నివేదికలు రావడంతో భయం ప్రారంభమైంది. ఇలాంటి ఒక కేసు ఇటీవల సంచలనంగా మారింది. ఫాబియన్ ష్మిత్ అనే ఒక జర్మనీ జాతియుడు 2023లో చట్టబద్ధంగా తన గ్రీన్‌కార్డ్‌ను రెన్యూవల్ చేయించుకున్నారు.

# చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక గెస్ట్ హౌస్‌లో తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా సమావేశం చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేతి వృత్తుల సంక్షేమానికి నామమాత్రపు నిధులు కేటాయించడం పట్ల చేతివృత్తుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, నిర్లక్ష్యం తెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది చేతివృత్తుల వారు జీవనం సాగిస్తున్నారని, రాష్ట్రంలో వృత్తులు, కులాల ప్రాతిపదికన 20 సహకార సంస్థలు కల్లుగీత, రజక, నాయి బ్రాహ్మణ,వడ్డెర, మేదర, విశ్వబ్రాహ్మణ, కుమ్మరి, ఉప్పర కృష్ణబలిజ, వాల్మీకి బోయ, బట్రాజ, పెరిక, ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, మేర, గంగపుత్ర, లింగాయత్, ఈ బీసీ సహకార సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 3,04,965 కోట్లలో కల్లుగీత సహకార సంస్థకు 68 కోట్లు, మిగతా 19 సహకార సంస్థలకు 50 కోట్ల చొప్పున కేవలం 1018 కోట్లు, ఎంబీసీ కార్పొరేషన్‌కు 400 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. నామ మాత్రపు బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నదని విమర్శించారు. వృత్తిదారుల ఉపాధి మెరుగుపరుచుటకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2024-25 సంవత్సరం బడ్జెట్ లో కేటాయించిన డబ్బులు కూడా ఖర్చు చేయలేదని,ఈ బడ్జెట్ లో 25 వేల కోట్ల కేటాయించి వృత్తి దారుల సంక్షేమానికి ఖర్చు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్పత్తి వృత్తులు చేసెవారు నేత, గీత, మత్స్య, గొర్రెలు, మేకలు పెంపకం, ఇనుము, కలప, ఇత్తడి, బంగారం, అల్లికలు, దూదేకుల, రాల్లు కొట్టడం, కుండలు, టైలరింగ్, సేవా వృత్తులు చేసేవారు, రజక, క్షౌర, సాంస్కృతిక వృత్తులు చేసేవారు, ఒగ్గు కథ, మందహెచ్చులు, దుబ్బుల కొలుపు, వాయిద్య కళాకారులు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితరులు నేటికి గననీయమైన సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారని, వృత్తుల్లోకి బడా పెట్టుబడి దారులు ప్రవేశించడంతో వ్యాపారంగా మారి వృత్తిదారులు వారి కింద జీతాలు తీసుకొని పనిచేసే కార్మికులుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత, స్వర్ణకారులు ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురవుతున్నారని వాపోయారు. లిక్కర్, శీతల పానీయాల దాటికి కల్లుగీత వృత్తి మరింతగా దెబ్బతింటున్నదని రజక, క్షౌర లాంటి సేవా వృత్తులు వారు యాంత్రీకరణ వల్ల ఆదాయం కోల్పోతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తి చేసేవారి ఉపాది భద్రతకు, సామాజిక రక్షణకు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిదులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు గుండు వెంకట నర్సు, తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, తెలంగాణ క్షౌర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతరబోయిన సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తిని బిక్షం, మహిళా నాయకురాలు రాచకొండ రాములమ్మ, గుండు లక్ష్మి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మెతుకు అంజయ్య, కురుమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక

# కబ్జాలకు, దౌర్జన్యాలకు వసూళ్లకు కేరాఫ్ అడ్రస్‌గా ఆలేరు నియోజకవర్గం

### బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం బిజెపి పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. యొక్క సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కబ్జాలకు దౌర్జన్యాలకు వసూళ్లకు కేరాఫ్ అడ్రస్‌గా ఆలేరు నియోజకవర్గం మారింది. ఎందుకంటే గత ప్రభుత్వం యాదాద్రి అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోయినటువంటి నిర్వాసితులకు అంజనపురి కాలనీలో ప్లాట్లు కేటాయిస్తే ఆ యొక్క ప్లాట్లను కూడా కబ్జా చేయడం జరుగుతుంది. కొబ్బరి బొండాల దుకాణం నుండి హెూటల్లు పెట్రోల్ బంకుల దాకా కాంగ్రెస్ నాయకుల వసూళ్ల పర్వం కొనసాగుతుంది. నిన్నటికి నిన్న కొత్తగా నిర్మిస్తున్నటువంటి హెచ్‌పి బంక్ యజమాని నీ కూడా ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు 5 లక్షల రూపాయలు లంచంగా డిమాండ్ చేశారు. ఎన్ని అనుమతులు ఉన్నా ఏది ఉన్నా కచ్చితంగా మాకు పైసలు ఇవ్వాల్సిందే లేనిపక్షంలో నీ బంకు పని నడవదు అని హెచ్చరించడం జరిగింది. మరి గౌరవ ఎమ్మెల్యేకి ఇది తెలిసి జరుగుతుందా తెలువక జరుగుతుందా ఈ యొక్క ప్రజలకు మీరు వివరణ ఇవ్వాలి. ఇలాంటి దౌర్జన్య రాజకీయాలు కబ్జా రాజకీయాలు మీరు మానకపోతే భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించడం జరిగింది. అలాగే బాదితులు ఎవరు భయపడొద్దు అని బాధితులకు అండగా బీజేపీ ఉంటుంది అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నందోజి నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడిగు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, సీనియర్ బిజెపి నాయకులు రంగసత్యం బెల్దే అశోక్, జవహర్, మిట్ట వీరేష్ గౌడ్, ఆలేటి కర్ణ, జగిని నవీన్, ఆకుల దేవేందర్, బొమ్మ నరేష్, భోగా అజయ్, సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 50% రాయితీ పై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

### మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ



మునుగోడు, మేజర్‌న్యూస్ : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎమ్ఏఎమ్ పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో కలవు అని మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబందిత పనిముట్లకు మాత్రమే), పాస్ పోర్టు సైజ్ ఫోటోతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వగలరని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా పేరు మీద మాత్రమే వుండాలన్నారు. కేటగిరి వారీగా అందుబాటులో ఉన్న పనిముట్ల వివరాలు బ్యాటరీ/చేతి పంపు స్ప్రేయర్ జనరల్-6, ఎస్సీ-2, పవర్ నాప్ సాక్ స్ప్రేయర్ జనరల్-6, ఎస్సీ-1, రోటవేటర్ జనరల్-4, ఎస్సీ-1,సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ జనరల్-1, ఎస్సీ-1,డిస్క్ హరో/కల్టివేటర్/ఎమ్ బి నాగలి/ కేజ్ వీల్స్/రోటో పడ్లర్ జనరల్-4, ఎస్సీ-1, బండ్ ఫార్మర్ (నాన్ పి.టి.వో)జనరల్-1, బండ్ ఫార్మర్ ( పి.టి.వో)జనరల్-1,పవర్ టిల్లర్ జనరల్-1,స్ట్రా బేలర్ ఎస్సీ-1 పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారి/ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలోని సంప్రదించగలరు అని పేర్కొన్నారు.

# టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు నివాసంలో ఆదివారం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానం చేసినట్లు సైదేశ్వరావు తెలిపారు. ఈ సమావేశంలోరాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి కోడె వాసు, నల్లగొండ పార్లమెంట్ కార్యదర్శి కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య, కోదాడ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల శోభన్ బాబు, నడిగూడెం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పలక నాగేశ్వరావు, చిలుకూరు మండల ఉపాధ్యక్షులు కొల్లు సత్యనారాయణ, అనంతగిరి మండల పార్టీ నాయకులు కొత్త నరేష్ రెడ్డి, కోదాడ మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు సజ్జ రామ్మోహన్ రావు, అనంతగిరి మండలం ఐటిడిపి నాయకులు ఏటుకూరు సురేష్, షేక్ బాబా షేక్ హబీబ్ పాల్గొన్నారు.

# బత్తిని రాజు గౌడ్‌కి గౌరవ డాక్టరేట్ ప్రదానం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : సామజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ చేస్తున్న సేవలను అంతర్జాతీయ పీస్ విశ్వవిద్యాలయం గుర్తించి పాండిచ్చేరి తమిళనాడు పట్టణంలో రాజు గౌడ్‌కు ఆదివారం గౌరవ డాక్టరేట్ అందచేసింది విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.చల్లాద్రి, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యుఎన్ఐపిసి డాక్టర్ ఏ.ప్రబోధ్ రాజేంద్రన్, ఎస్‌హెచ్ఆర్‌డిఓసి చైర్మన్ డాక్టర్ డి లక్ష్మి కాంతం, ఎన్నార్వో డైరెక్టర్ వల్లపొడి వెంకటరత్నం రాజు గౌడ్ కి పట్టా ను అందజేసినట్లు తెలిపారు.